## రెండో రోజూ నామినేషన్లు నిల్

- రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్




విలేకరులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్

మక్తల్ టౌన్/ అర్బన్, నవంబర్ 4: నియోజకవర్గంలో రెండో రోజూ శనివారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్లు స్వీకరించేందుకు తాసీల్దార్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యాలయం రెండు వైపులా ప్రధాన రోడ్డుపై 100మీటర్ల దూరంలో భారికేడ్లను ఏర్పాటు చేసి సీఐ రాంలాల్, ఎస్సై పర్వతాలు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నిర్భయంగా ఓటేసేందుకే ఫ్లాగ్‌మార్చ్

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు



మంథన్‌గోడ్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

మక్తల్‌టౌన్/ అర్బన్, నవంబర్ 4: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో శాంతియుత వాతావరణంలో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఓటర్లలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. శనివారం మక్తల్ మండలంలో సమస్యాత్మక గ్రామాలైన భూత్పూర్, మంథన్‌గోడ్ గ్రామాల్లో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో కేంద్ర బలగాలు కీలక పాత్ర కీలకమని వారితో కలిసి జిల్లాపోలీస్ యంత్రాంగం పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వాహిస్తారన్నారు. అంతకు ముందు ఆయన మక్తల్‌లో సోమవారం సీఎం కేసీఆర్ నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభాస్థలిని పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ రామ్‌లాల్, ఎస్సై పర్వతాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

కృష్ణ, నవంబర్ 4 : మండలంలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఎక్సైజ్, పోలీస్, ఎస్ఎస్‌బి సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. తనిఖీల్లో ఎంవీఐ శిల్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- వడ్వాట్‌లో క్రికెట్ పోటీల ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మాగనూర్, నవంబర్ 4: యవత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వడ్వాట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల క్రీడాకోటలో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాక ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామ గ్రామన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, జెడ్పీటీసీ వెంకటయ్య, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిప్పయ్య, నాయకులు డాక్టర్ బాలరాజు, హన్మంత్‌రెడ్డి వాకిటి శ్రీను, సూరేశ్, రామరాజు, సమరసింహారెడ్డి, అశోక్, రెడ్డి, తిరుమలశ్, గోవర్ధన్, అశోక్, ప్రభాకర్ రెడ్డి, బసంత్ రెడ్డి, చిన్నదత్తు, దామోదర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ గడ్డా.. రామన్న అడ్డా..సాంగ్ రిలీజ్

మక్తల్‌టౌన్,నవంబర్4: నర్వ మండలం పాతర్‌చేడ్ గ్రామానికి చెందిన రచయిత రాజు రూపొందించిన మక్తల్ గడ్డ.. ఇది రామన్న అడ్డా..అనే సాంగ్‌ను ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శనివారం తన నివాసంలో కార్యకర్తల మధ్య సాంగ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తాలు గడ్డా ఇది రామన్నా అడ్డా పాటను రాజు అద్భుతంగా రూపొం దించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాతర్‌చేడ్ సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ శంకర్‌లాల్, మాజీ సర్పంచ్ కుర్వ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- చిట్టెం చాణిక్యారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చిట్టెం చాణిక్యారెడ్డి

ఊట్కూర్, నవంబర్ 4: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మక్తల్ పట్టణంలో నిర్వహించ నున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువనాయకుడు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు, చిట్టెం చాణిక్యారెడ్డి పిలు పు నిచ్చారు. శనివారం ఊట్కూర్, పులిమామిడి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధు లు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం సభకు గ్రామాల నుంచి ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలని సూచించారు. కార్యక్రమం లో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింహారాజ్‌గౌడ్, శివరామరాజు, గోవిందప్ప, జగదీశ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, రహిమాన్, నాసీర్‌ఖాన్ పాల్గొన్నారు.

### భారీ సంఖ్యలో తరలి రావాలి

నర్వ, నవంబర్ 4: మక్తల్‌లో సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నర్వ, రాయికోడ్, లంకాల, పెద్దకడ్మూర్, కొత్తపల్లి, కల్వాల, సీపూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతీ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్,నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

కృష్ణ, నవంబర్ 4 :మండలంలోని తెలంగాణ-కర్ణాటక బార్డర్ చేగుంట చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా కర్ణాటకకు చెందిన శరణప్ప, బాల్‌చేడ్ గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి రూ. 1,15,600, వాసునగర్ చెక్‌పోస్టువద్ద రాయిచూర్ నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న రూ. 4,31,100ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ డబ్బును నారాయణపేట గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### మాగనూర్‌లో...

మాగనూర్, నవంబర్ 4: మండల కేంద్రంలో ఎస్సై మల్లేశ్ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేయగా మక్తల్ మండలం అంకెన్‌పల్లికి చెందిన గొల్ల శ్రీనివాసులు, అనుగొండ గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.లక్ష తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ నగదుకు ఎలాంటి రసీదు, తగిన పత్రాలు లేనందున సీజ్ చేసి జిల్లా ఎలక్షన్ ట్రెజరీకి పంపించినట్లు ఎస్సై మల్లేశ్ తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్లాలంటే వాటికి సంబంధించిన రసీదు, తగిన పత్రాలు ఉండాలని లేకుంటే వాటిని స్వాదీనం చేసుకొని సీజ్ చేస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం



మక్తల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్/మక్తల్‌టౌన్/ మక్తల్ అర్బన్, నవంబర్ 4: పట్టణంలోని వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు, మండలంలోని ముస్లాయిపల్లి, కొత్తపారేవుల, మున్సిపల్ పరిధిలోని తిరుమలాపూర్, కొత్తగార్లపల్లి గ్రామాల్లో ఎంపీటీసీ ఆశిరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్లు జగ్గలి రాములు, విష్ణువర్ధన్‌రెడ్డి, మొగులప్ప, అన్వర్ హుస్సేన్, బీఆర్ఎస్ టౌన్ మహిళా విభాగం అధ్యక్షురాలు రాధిక, నాయకులు సాగర్, మజర్, సాదిక్, వసీం, వన్నెకారి రాజు, సంతోశ్, ఉప్పరి సురేశ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తిర్లాపురం కృష్ణ, జుట్ల అంజప్ప, కర్రెం కృష్ణ, జగ్గలి కతలప్ప, భాస్కర్, బాలప్ప, మల్లేశ్, మహిళా నాయకురాలు రాధిక తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 4: బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ కోరారు. శనివారం వారు పట్టణంలోని భక్తమార్కండేయస్వామి ఆలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం 4,5, 8, 10వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

### ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, నవంబర్ 4: మండలంలోని రేచింతల, ఆరేపల్లి, కత్తెపల్లి, వీరరాఘువాపూర్, తూంపల్లి, తిప్పడంపల్లి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 60ఏండ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 6 గ్యారెంటీ హామీలంటూ మరో సారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుందని ప్రజలు గమనించి ఆ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి బీఆర్ఎస్ యువతతో కలిసి అత్మకూరు పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరంజని, మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



అమరచింతలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం